తిరువనంతపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తల సంబరాలు

చక్రం తిప్పిన హస్తం

- ధరూర్ నేతృత్వంలో కేరళలో విస్తృతంగా సాగిన ప్రచారం
- అభ్యర్థుల ఎంపికలో మధుసూదన్ మిస్త్రీ వ్యూహ చతురత
- బుజ్జింపులు బాధ్యత నెత్తినేసుకున్న కెసి వేణుగోపాల్
- ముస్లిం, క్రైస్తవ ఓట్లు చీలకుండా పకడ్బందీ ప్రణాళిక

తిరువనంతపురం: కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వంపై యాంటీఇంకంబెన్సీ ప్రభావం పెరుగుతున్న వేళ, కాంగ్రెస్‌కు తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఏర్పడింది. ఈ పరిస్థితిలో పార్టీ ప్రధాన లక్ష్యం ఒక్క.. ఎలాంటి తప్పిదాలు చేయకుండా ముందుకు సాగడం. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన గెలుపు, రాష్ట్రంలో పదేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి రావచ్చనే నంకే తాలను ఇచ్చింది. ఈ విజయంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిన ప్పటికీ, అదే సమయంలో అంతర్గత విభేదాలు మళ్లీ తలెత్తే ప్రమాదం ఉందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఐదేళ్ల క్రితం ఇలాంటి అంతర్గత కలహాలే పార్టీ విజయాన్ని దెబ్బతీశాయి. ఈసారి కాంగ్రెస్ హైకమాండ్ చాలా జాగ్రత్తగా వ్యవహరించింది. ఈ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించిన వారిలో తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ఒకరు. సంవత్సరం ప్రారంభంలో ఆయనపై అనేక ఊహాగానాలు వెల్లువెత్తాయి. జనవరి చివర్ నాటంలో రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆయనతో సుమారు రెండు గంటల పాటు చర్చలు జరిపి, పార్టీ లోపలి విభేదాలను సర్దుబాటు శారు. అనంతరం ధరూర్‌ను ప్రచార కమిటీ సహ సమన్వయకర్తగా నియమించారు. ఆయన రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టికెట్ కేటాయింపుల ప్రక్రియ కోసం కాంగ్రెస్ హైకమాండ్ విశ్వాసనీయ నాయకుడు మధుసూదన్ మిస్త్రీను కేరళకు పంపింది. గుజరాత్‌కు చెందిన అనుభవజ్ఞుడైన మిస్త్రీ, తన అనుభవాన్ని పూర్తిగా వినియోగిస్తూ టికెట్ పంపిణీ ప్రక్రియను నడిపించారు. ప్రజల్లో ప్రభుత్వ మార్పు పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ, లెఫ్ట్ ప్రంట్ ప్రస్తుత ఎమ్మెల్యేలపై తీవ్రమైన వ్యతిరేకత లేదనే ఫీడ్‌బ్యాక్ కాంగ్రెస్‌కు అందింది. టికెట్ కేటాయింపులో భాగంగా మధుసూదన్ మిస్త్రీ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఎంపీలను అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలపకూడదని నిర్ణయించింది. ఈ నిర్ణయం పార్టీ లోపల కొంత వ్యతిరేకతను ఎదుర్కొంది. నామినేషన్ దాఖలు గడువు ముగియడానికి ముందు, ప్రస్తుత ఎంపీ, మాజీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కె. సుధాకరన్ ఎన్నికల్లో పోటీ చేయాలని పట్టుబట్టారు. ఈ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొన్నేందుకు ఏకే ఆంటోనీకి బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సుధాకరన్‌తో మాట్లాడగా, రాహుల్ గాంధీ ఆయన కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. దీని ద్వారా సుధాకరన్ కృషిని పార్టీ గుర్తిస్తున్నదనే స్పష్టమైన సందేశం వెళ్లింది.టికెట్ కేటాయింపుల తర్వాత, అసంతృప్తి వ్యక్తం చేసిన నాయకులను సమాధానపరిచే బాధ్యతను కేసీ వేణుగోపాల్ తీసుకున్నారు. కేరళలో తన ప్రతిష్ఠ కూడా దీనిపై ఆధారపడి ఉందని గ్రహించిన ఆయన, తిరుగుబాటు నాయకుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారితో మాట్లాడి విభేదాలను సర్దిచేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా క్రమశిక్షణతో కూడిన బహుబద్ధమైన జట్టుగా కనిపించింది. ఈ మార్పులో పార్టీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ కీలక పాత్ర పోషించారు. ముస్లిం లీగ్‌తో ఉన్న కూటమి కారణంగా ముస్లిం ఓటు బ్యాంక్ తమవైపు ఉంటుందని కాంగ్రెస్ విశ్వసించింది. అదనంగా ప్రచారంలో కవి, ఎంపీ ఇబ్రహీం ప్రతాప్‌గఢీని ముందుకు తీసుకువచ్చింది. క్రైస్తవులు కూడా సంప్రదాయంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తూ వచ్చారు. ఎన్నికలకు ముందు క్రైస్తవ సమాజానికి చెందిన సన్నీ జోసెఫ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం, అలాగే కేంద్రం ప్రతిపాదించిన విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు కూడా ఈ వర్గం మద్దతును బలోపేతం చేసింది. ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారే సంప్రదాయం ఉన్న కేరళలో, పదేళ్ల పాలన తర్వాత కూడా పినరయి విజయన్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది. ఈ పరిస్థితిలో కూడా కాంగ్రెస్ ఎలాంటి తప్పిదాలు చేయకుండా ముందుకు సాగింది. దీంతో దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత దేశవ్యాప్తంగా ఒక్క రాష్ట్రంలో కూడా లెఫ్ట్ పార్టీ ప్రభుత్వం లేకుండా పోయింది.

తెలంగాణలో మళ్లీ మేమే.. :పిసిసి చీఫ్

కేరళలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని యుడిఎఫ్ ఘన విజయాన్ని సాధించడం పట్ల పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కేరళలో 140 సీట్లలో దాదాపు 100 సీట్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం చరిత్రాత్మకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం తెలంగాణలో పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపిందని ఆయన తెలిపారు. కేరళ విజయం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని ఆయన చెప్పారు. తమిళనాడు లో ప్రజలు విజయ్ నేతృత్వంలోని టివికె పార్టీని గెలిపించడం పట్ల ఆయనకు మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో బిజెపి మొదటి నుంచి ఒక కుట్ర పూరిత రాజకీయాలు చేసింది. 'సర్' పేరుతో టీఎంసీ అనుకూల ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను సమీక్ష చేసి ఇంకా కూటమి మరింత బలోపేతం అయ్యేందుకు, అంత కలిసి బిజెపి కుట్ర రాజకీయాలపై పోరాటం చేసేందుకు ప్రజాశీకలు చేయాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

కేరళలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

- 'శభాష్ రేవంత్‌జీ' అంటూ రాహుల్ గాంధీ ప్రశంస

కేరళం హస్తగతం.. ఫలించిన రేవంత్ వ్యూహం

మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

కేరళలో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్లే కేరళలో తమ పార్టీ ఘన విజయం సాధించిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి నేతలు పగటి కలలు కంటున్నారని ఆయన అన్నారు. డా.,బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉన్నంత వరకు, ప్రజాస్వామ్యం ఉన్నంత వరకు బిజెపి కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త్ భారత్ అసాధ్యం అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రాండ్ ఇమేజే కేరళలో చాలా ఉపయోగపడిందని మండలిలో విప్ బల్మూరి వెంకట్ అన్నారు. ముఖ్యమంత్రి తన మాటలతో కేరళ దశ ను మార్చారని ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

కేరళ ఓటర్ల విశ్వాసమే యుడిఎఫ్‌కు మార్గదర్శకం: ప్రియాంక

కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఎఫ్ కేరళలో విజయం సా ధించడంతో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారం కేరళ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కేరళ ప్రజల ఉత్తమ భవిష్యత్ కోసం త్రద్ధగా పనిచేస్తామన్నారు. ఈమేరకు ఎక్స్ ఖాతాలో వయనాడ్‌లో మా కుటుంబంపై కొత్తగా నమ్మకం ఉంచి ఏడు కు ఏడు సీట్లు గెలిపించారు, ఇప్పుడు మీకు ఎనిమిది మంది ప్రజాప్రతినిధులున్నారని, వయనాడ్ అభివృద్ధి కోసం మీతో కలిసి పనిచేస్తారని పేర్కొన్నారు.

ఇది అసాధారణ విజయం: సిఎం రేవంత్



కేరళలో యూడిఎఫ్ కూటమి విజయంపై సిఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి అసాధారణమైన, కఠోరమైన నూర్పిడాయకమైన విజయం సాధించినందుకు నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయానికి నాయకత్వం వహించిన రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంక గాంధీ, కెసి వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు పార్టీ, కేడర్‌తో కలిసి ఆయన అభినందనలు తెలిపారు. కేరళం ప్రచారం సందర్భంగా తనపై ప్రేమ కురిపించినందుకు యూడిఎఫ్ మద్దతుదారులకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

మా లెక్క పక్కా

- విజయ్ గెలుస్తాడంటే అంతా సవ్వారు
- ఇప్పుడు మా అంచనాలే ఫలించాయి
- తమిళనాడు ఎన్నికలపై 'యాక్సిస్ మై ఇండియా' చైర్మన్ ప్రదీప్‌గుప్తా

న్యూఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో విజయ్ పార్టీ టివికె గెలుస్తుందని తాము చెపితే అందరూ సవ్వారని యాక్సిస్ మై ఇండియా సంస్థ చీఫ్ ప్రదీప్ గుప్తా తెలిపారు. ఇప్పుడు నవ్విన నాపచేసే పండిపోతుంది అయిందని సోమవారం ఆయన వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అనూహ్య రీతిలో టివికె విజయం సాధించడంపై గుప్తా స్పందించారు. పలు ఇతర సంస్థలు ఈ ఎన్నికల్లో తమిళనాడులో డిఎంకె కూటమి గెలుస్తుందని, అన్నాడిఎంకె గట్టి పోటీ ఇస్తుందని విశ్లేషించాయి. అయితే ఒక్క యాక్సిస్ మై ఇండియానే ఇందుకు భిన్నంగా విజయ్‌దే గెలుపు అని స్పష్టం చేసింది. ఇది జోస్యం అనుకునేరు. లెక్కలు గణాంకాల శాస్త్రం దక్కించుకున్న విజయం అని గుప్తా తెలిపారు. 234 స్థానాల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈసారి కూడా డిఎంకెకు పెద్దగా పోటీ ఉండబోదని పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ సర్వేల దశలో తెలిపాయి. అయితే యాక్సిస్ మై ఇండియా ఒక్కటే విజయ్ తొలి ప్రవేశంలోనే అద్భుతాలు సృష్టిస్తాడని, టివికెకు 98 నుంచి 120 వరకూ స్థానాలు వస్తాయని తెలిపింది. రాజకీయ పండితులు, పరిశీలకులు ఇతర పోల్ సంస్థలు యాక్సిస్ ఇండియా పట్ల చులకన భావంతో మాట్లాడరని , అయితే ఇప్పుడు తాము చెప్పిన దానికి అనుగుణంగానే విజయ్ విజయం సాధించారని తెలిపారు. డిఎంకెకు సీట్లు, ఓట్లశాతం పై కూడా తాము ఖచ్చితంగానే తెలిపామని గుర్తు చేశారు. విజయ్ పార్టీకి 35 శాతం ఓటు వాటా ఉంటుందని చెప్పామని, ఇది నిజం అయిందని తెలిపారు. అన్నాడిఎంకెకు తాము 23 శాతం అంచనా వేశామని, ఇది ఇప్పుడు 27 శాతంగా ఉందని తెలిపారు. అయితే శేఖర్ గుప్తా ఇప్పుడు తమ విశ్లేషణలో తప్పుపడుగు వేశారు. విజయ్ తరువాతి స్థానంలో స్టాలిన్ డిఎంకె ఉంటుందని, మూడో స్థానంలో అన్నాడిఎంకె నిలుస్తుందని చెప్పారు. అయితే ఫలితాల క్రమంలో రెండో నెంబరులో అన్నాడిఎంకె కూటమి, మూడో వరుసలో డిఎంకె మిత్రపక్షాలు నిలిచాయి.ఇదే సమయంలో మహిళలు కూడా విజయ్ వాగ్దానాలను నమ్మారని ప్రదీప్ గుప్తా టివికె విజయ రహస్యం గురించి విశ్లేషించారు. 18 నుంచి 39 సంవత్సరాల లోపు వారు ఎక్కువగా టివికెకు ఓటేస్తారని తాము తెలిపామని గుర్తు చేశారు. తమిళనాడులో ఈ పరిధిలోని వారు దాదాపుగా 42 శాతం దాకా ఉన్నారని వివరించారు. 25 నుంచి 30 శాతం దాకా ఉన్న 40 సంవత్సరాలు దాటిన వారు కూడా టివికెకు ఎక్కువగా ఓటేశారని తమ లెక్కలు తెలిపారు. డిఎంకె తరువాత ఎక్కువగా మహిళలు టివికెకు ఓటేస్తారని తాము విశ్లేషించామని, అయితే ఇందుకు భిన్నంగా తమ కేటగిరిలో కొంచెం ఎక్కువగానే మహిళల ఓట్లు టివికెకు పడ్డాయని గుప్తా వెల్లడించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda

జోనల్ ఆఫీస్ ప్రెస్టిజ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్:
నం. 3-5-822/5, 15 అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్-500029. ఇ-మెయిల్ : armhyd@bankofbaroda.co.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని జబ్బంధలను చదువుము
SARFAESI యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 9(1) నిబంధనలతో చదువుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రతీకాంశించి బైరెడ్డి(లు), రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకుమరియు తెలియజేయడమేమంగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/కుదువ పెట్టిన దర మరియు స్థిరాస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా, సెక్యూర్డ్ క్రెడిటర్స్ వారి అధీకృత అధికారి ద్వారా సొత్తినమను దేనుకొని, క్రింద తెలిపిన భాషాలలో మరియు దేనుకొనుటకు "షరతుల ఎలా ఉంటే అలా, ఎలా ఉంటే అలా, ఏదీ ఉన్నదో అలా" మరియు "రికార్డు ప్రాతిపదికన కాకుండా" పద్ధతిన అమ్మబడును.
రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ అస్తులు/బకాయిలు/లిఖిత్ర దర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్డ పెంపుదల మొత్తం యొక్క వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు మరియు చిరునామా	తెలిసిన కాతాలు రుణ భారములతో స్థిరాస్తి వివరణ	మొత్తం బకాయిలు	ఇ-వేలం తేది & సమయం	1) రిజర్వు ధర 2) అప్పు మొత్తపు మొత్తం 3) బిడ్డు పెంపుదల మొత్తం	స్థిరాస్తుల స్థితి (స్వాధీనత/ఖాళీ)	అప్పు తిరిగి తేది మరియు సమయం మరియు సంప్రదించవలసిన వివరాలు
I) 1) మెస్సర్స్ విజయ పిరో ఛార్జ్ (ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: 8-2-686/బి-5/జి-1, ఆశా మహల్, జిప్పి ఎన్క్లేవ్, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. మరియు 2) మెస్సర్స్ విజయ పిరో ఛార్జ్ (ప్రైవేట్ లిమిటెడ్, 8-2-269/ఎన్/63, సైట్ నం. 63, సాగర్ సొసైటీ, రోడ్ నం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 3) మెస్సర్స్ విజయ పిరో ఛార్జ్ (ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నం. 496/ఎ, 496/ఎఎ, 496/ఇ, 493/ఎ/2, కుప్ప గ్రామ, మహబూబ్‌నగర్ మండల, మహబూబ్‌నగర్-509001. II) 1) శ్రీ ఎన్ ప్రవస్తు కుమార్ తండ్రి శ్రీ ఎన్.యస్.ఎం. ప్రసాద్ రావ్, ఇం.నం. 8-2-268/4, సైట్ నం.301, హాబిటాట్స్ రెసిడెన్సీ, ఆరోర కాలనీ, రోడ్ నం.3, టివి9 ఆఫీస్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 మరియు 2) శ్రీ ఎన్ ప్రవస్తు కుమార్ తండ్రి శ్రీ ఎన్.యస్.ఎం. ప్రసాద్ రావ్, ఇం.నం. 2-47, పద్మనా నగర్, హైదరాబాద్-500033. 3) శ్రీ ఎన్ ప్రవస్తు కుమార్ తండ్రి శ్రీ ఎన్.యస్.ఎం. ప్రసాద్ రావ్, సైట్ నం.402, శ్యామ్ సైడింగ్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ -500038. III. 1) శ్రీమతి సర్ల విజయ లక్ష్మి భర్త ఎన్.యస్.ఎం. ప్రసాద్ రావ్, ఇం.నం. 8-2-268/4, సైట్ నం.301, హాబిటాట్స్ రెసిడెన్సీ, ఆరోర కాలనీ, రోడ్ నం. 3, టివి9 ఆఫీస్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 మరియు 2) శ్రీమతి సర్ల విజయ లక్ష్మి భర్త ఎన్.యస్.ఎం. ప్రసాద్ రావ్, సైట్ నం. 402, శ్యామ్ సైడింగ్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500038. IV 1) శ్రీమతి సర్ల శ్రీదేవి భర్త శ్రీ ఎన్ ప్రవస్తు కుమార్, ఇం.నం. 8-2-268/4, సైట్ నం.301, హాబిటాట్స్ రెసిడెన్సీ, ఆరోర కాలనీ, రోడ్ నం. 3, టివి9 ఆఫీస్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 మరియు 2) శ్రీమతి సర్ల శ్రీదేవి భర్త శ్రీ ఎన్ ప్రవస్తు కుమార్, సైట్ నం. 402, శ్యామ్ సైడింగ్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500038. V 1) మెస్సర్స్ విజయ రియల్టర్స్, కార్యాలయం : ఇం.నం. 8-2-686/బి/27, జిప్పి ఎన్క్లేవ్, రోడ్ నం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. మరియు 2) మెస్సర్స్ విజయ రియల్టర్స్, సైట్ నం. 63, సాగర్ సొసైటీ, రోడ్ నం. 2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. VI 1) శ్రీమతి సర్ల లక్ష్మి భర్త శ్రీ కిషోర్, రావ్ ప్రసాద్, ఇ.నం. 7-3-239/13-ఎ, అమర్జా నగర్, వార్డు నం. 7, సిఓహైదరాబాద్-500026. మరియు 2) శ్రీమతి సర్ల లక్ష్మి భర్త శ్రీ కిషోర్, రావ్ ప్రసాద్, సైట్ నం. 371, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. 3) శ్రీమతి సర్ల లక్ష్మి భర్త శ్రీ కిషోర్, రావ్ ప్రసాద్, సైట్ నం. 76, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. VII 1) శ్రీ దిగుడుపాటి రాఘవేంద్ర తండ్రి శ్రీ దిగుడుపాటి రామేంద్ర భాబు, ఇం.నం. 7-3-239/13-ఎ, అమర్జా నగర్, వార్డు నం. 7, సిఓహైదరాబాద్-500026. మరియు 2) శ్రీ దిగుడుపాటి రాఘవేంద్ర తండ్రి శ్రీ దిగుడుపాటి రామేంద్ర భాబు, సైట్ నం. 371, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. 3) శ్రీ దిగుడుపాటి రాఘవేంద్ర తండ్రి శ్రీ దిగుడుపాటి రామేంద్ర భాబు, సైట్ నం. 76, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.	1) రిజర్వు ధర: రూ. 2,59,00,000/- (రూపాయలు రెండు కోట్ల యాభై తొమ్మిది లక్షలు మాత్రమే). 2) అప్పు ధరావత్తు మొత్తం : రూ. 25,90,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై వేలు మాత్రమే). 3) బిడ్డు పెంపుదల మొత్తం : రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే).	భౌతిక స్వాధీనం	20.05.2026 న ఉ.11.00- మ.03.00 గం.ల అధీకృత అధికారి : పి. సుధాకర్ డిప్టీ మేనేజర్ మొబైల్- 6374163844 8807426142 8328548382

అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలము పోర్టల్ : https://baanknet.in సు రిఫర్ చేయగలరు/ దర్శించగలరు. బాగోర్ బిడ్డర్లు అధీకృత అధికారి మొబైల్ నెం.లు 6374163844 / 8807426142 / 8328548382. పై సంప్రదించవచగలరు.

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 04.05.2026

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా

ఫలించిన 'పెళ్లికానుక'

- ఆడపడచుల పెళ్లికి 8 గ్రాముల బంగారం, పట్టుచీర ఇస్తాన్న విజయ్
- తమ హామీల పట్ల మహిళలు బాగా స్పందించారంటున్న టివికె పార్టీ పెద్దలు

చెన్నై : వస్తూ వస్తూనే తమిళనాడులో హిట్ కొట్టిన విజయ్ వెనువెంటనే తమ టివికె పార్టీ ఎన్నికల వాగ్దానాలపై దృష్టి సారించారు. ముందుగా తమిళ ఆడపడుచులకు ప్రకటించిన కానుకల విషయంపై పట్టుదలతో ఉన్నామని వెల్లడించి. పెళ్లి సమయంలో వధువుకు 8 గ్రాముల బంగారం, కుటుంబంలో మహిళ పేరిట ఏదాదికి ఆరు చదివట వంటగ్యాసు సిలిండర్లు, 60 ఏండ్ల లోపు మహిళలకు మాసానికి రూ 2500 వరకూ ఆర్థిక సాయం అందిస్తామని చెప్పిన విజయ్ ఇప్పుడు దీనిని నిలబెట్టుకునే దిశలో ఇప్పటి నుంచే కార్యాచరణకు దిగారు. 22 క్యారట్ బంగారం ధర ఇప్పుడు గ్రాముకు రూ 14000 వరకూ పలుకుతుంది. పెళ్లి అయిన మహిళలకు అందించే బంగారం అపార విశ్వాసం పొదుకునేలా చేస్తుంది. వధువుకు నాణ్యమైన పట్టు చీర, తమిళ సాంప్రదాయాల మధ్య అందించడం జరుగుతుందని కూడా విజయ్ పార్టీ హామీ ఇచ్చింది. బంగారం, పట్టుచీర సెంటిమెంట్ ఎన్నికలలో బాగా పండించనే విషయాన్ని విజయ్ తెరవెనుక వారు తేల్చిచెపుతున్నారు. సోమవారం మధ్యాహ్నానికి వెలువడ్డ ఫలితాలతో విజయ్ పార్టీ సాధారణ మెజార్టీ బలం 118 కన్నా అతి కొద్దిగా తక్కువ స్థానాలు వచ్చాయి. అయితే తరువాతి ముఖ్యమంత్రి విజయ్ అనేది స్పష్టం అయింది. ఎన్నికల పత్రంలో విజయ్ పార్టీ అందించిన నాణ్యమైన విద్యపై పలు విషయాలను తెలిపింది. స్కూల్ డ్రాపౌట్ లేకుండా చేసేందుకు కుటుంబంలో తల్లులు లేదా సంరక్షకులకు వార్షికంగా రూ 15000 ఇస్తామని కూడా టివికె ప్రకటించింది. ఇక తమిళనాటనే కాకుండా దేశవ్యాప్తంగా పేరొందిన కె కామరాజ్ పేరిట 100 ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్ తెరవడం, ఉన్నత విద్యకు కుటుంబ పరిస్థితులను బట్టి రూ. 20 లక్షల మేర సాయం వంటివి విజయ్ వాగ్దానాలలో మిన్నగా నిలిచాయి. ఓట్లు పడేలా చేసిన వీటి గురించి ఆయన ఇప్పుడు అమలుకు చర్యలు చేపడుతున్నారు.

యుపిఎస్‌సి అభ్యర్థుల కోసం 'ప్రెప్‌మంకీ' యాప్

ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

మనతెలంగాణ/హైదరాబాద్ : యుపిఎస్ సి సహా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అధునిక సాంకేతికతతో నాణ్యమైన మార్గదర్శకత్వం అందించేందుకు రూపొందించిన 'ప్రెప్‌మంకీ' అనే కృత్రిమ మేధస్సు ఆధారిత యాప్‌ను రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాంకేతికతను విద్యా రంగానికి అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాల